# మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం

## బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 21 : రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని అనిశెట్టి పల్లి, లాలుతండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీతండా, గట్టుమల్ల, మున్యాతండా, దూదియా తండా, పెద్దతండా, రేగళ్ల ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు సంక్షేమ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారని, పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఇంటికో పథకం ద్వారా ప్రజల్లో కేసీఆర్‌పై అపార నమ్మకం కలిగిందన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పరితపించే తనని ఆదరించాలని అభ్యర్థించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందరికీ పోడు పట్టాలను అందించేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, భూక్యా సోనా, ఎంపీటీసీలు, సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# హోం ఓటింగ్ షురూ..

## తొలిరోజు ఓటేసిన 268మంది దివ్యాంగులు, వృద్ధులు


హోం ఓటింగ్ వేయిస్తున్న ఎన్నికల సిబ్బంది

కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 : ఈ నెల 21, 22 తేదీల్లో దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి నుంచి ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిన విషయం విదితమే. మంగళవారం తొలిరోజు 268మంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. జిల్లాలో 241మంది దివ్యాంగులు, 484మంది 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 41మంది అత్యవసర సేవల సిబ్బంది మొత్తం 766 మందికి ఫారం 12డీ ద్వారా హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించినట్లు చెప్పారు. పినపాకలో 54 మంది దివ్యాంగులు, వృద్ధులు 54 మంది, ఇల్లెందులో 35మంది దివ్యాంగులు, వృద్ధులు 108, కొత్తగూడెంలో 52మంది దివ్యాంగులు, వృద్ధులు 110 మందికి, అశ్వారావుపేటలో 48 మంది దివ్యాంగులు, వృద్ధులు 126 మందికి, భద్రాచలంలో 52మంది దివ్యాంగులు, వృద్ధులు 86మందికి, 41మంది అత్యవసర సేవల సిబ్బందికి హోం ఓటింగ్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నట్లు చెప్పారు. ఇంటింటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా పటిష్ట బందోబస్తు, వీడియోగ్రఫీ నడుమ ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# ‘వనమా’ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 21 : సింగరేణి సంస్థను ప్రైవేట్‌పరం చేసేందుకు బీజేపీ కుటిలయత్నం చేస్తుంటే అడ్డుకున్న ఒకేఒక్క నాయకుడు సీఎం కేసీఆర్ అని టీబీజీకేఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి అన్నారు. మంగళవారం సెంట్రల్ వర్క్‌షాప్‌లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ వల్లే కార్మికులకు అనేక లాభాలు చేకూరాయని, వారసత్వ ఉద్యోగాల కల్పన, లాభాల బోనస్, లాభాల్లో వాటా శాతం పెంచిన ఘనత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ అనుబంధ యూనియన్ టీబీజీకేఎస్‌కు దక్కుతుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న సింగరేణి కార్మికులు బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియా సెక్రటరీ మోరె రమేశ్‌కుమార్, పిట్ సెక్రటరీ కరాటే శ్రీనివాస్, జేబీ మోహన్, మల్లంపల్లి ప్రభాకర్, నాగిరెడ్డి, సూరజ్, బాలరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి


రామవరంలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ మోరె రూప

**రామవరంలో..**

వనమాను గెలిపించాలని కోరుతూ 9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మోరె రూప, టీబీజీకేఎస్ ఏరియా సెక్రటరీ మోరె రమేశ్‌కుమార్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సింగరేణి పరిధిలోని నాగయ్యగడ్డ, పంజాబ్‌గడ్డ తదితర ఏరియాలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలు అందించి గృహిణులు, ఉద్యోగులు, కార్మికులు, యువకులను కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

### వనమాను భారీ మెజార్టీతో గెలిపించాలి

**‘గడపగడపకు వనమా’లో కౌన్సిలర్లు**

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 21 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఇంటికీ అందాయని, కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. వనమా గెలుపును కాంక్షిస్తూ చేపట్టిన ‘గడపగడపకు వనమా’ కార్యక్రమం మంగళవారం వివిధ వార్డుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తోపాటు కౌన్సిలర్లు పర్యటిస్తూ వృద్ధులు, యువకులు, మహిళలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చూపించి ప్రతి పథకాన్ని వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కొత్తగూడెంలో ప్రతి వార్డుకు సీసీ రోడ్లు, డ్రైన్లు, పార్కులు, ఓపెన్‌జిమ్‌లు నిర్మించామని, క్రమబద్ధీకరణ పట్టాలు, నిరుపేదలకు స్థలాల పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించామన్నారు. అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, పనిచేసే ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు వనచర్ల విమల, మాదా సత్యవతి, గుమ్మడెల్లి కళ్యాణి, మోరె రూప, అజ్మీరా సుజాత, కూరపాటి విజయలక్ష్మి, సాహేరా బేగం, అఫ్జలున్నీషా బేగం, మాచర్ల రాజకుమారి, బాలిశెట్టి సత్యభామ, బండి నర్సింహారావు, అంబుల వేణుగోపాల్, కొడగాని పరమేశ్, పాలోజు సత్యనారాయణచారి, వేముల ప్రసాద్, యరమల శ్రీనివాసరెడ్డి, రుక్మాంగధర్ బండారి, పల్లపు లక్ష్మణ్, బోయిన విజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అజ్మీరా పూర్ణ, కోసున సంధ్య, పిల్లి కుమార్, కోసున వాసు, కూరపాటి సుధాకర్, గుమ్మడెల్లి దుర్గ, మహ్మద్ యూసుఫ్, సుందర్‌రాజు, మాచర్ల శ్రీనివాస్, మాదా శ్రీరాములు, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**మున్సిపాలిటీలో..**

రామవరం, నవంబర్ 21 : మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 12వ వార్డులో కౌన్సిలర్ విజయలక్ష్మి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎస్కే గౌస్, శంకర్‌బాబు, పోశం శ్రీను, భరత్, రమేశ్, సుధాకర్, సతీశ్, రాము, పెయింటర్ బాబూమియా, రాజీరు, వెంకటమ్మ, పద్మ, భారతి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

**పాల్వంచ మండలంలో..**

పాల్వంచ రూరల్, నవంబర్ 21 : మండలంలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి. పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి, ఎంపీపీ మడి సరస్వతి కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తోగ్గూడెంలో పనులకు వెళ్లిన వారు సాయంత్రం వేళల్లో ఇండ్లకు రాగానే మంగళవారం ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరావును గెలిపించమని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ఎడవల్లి కృష్ణ సతీమణి సుశీల నాగారంలో ప్రచారం చేశారు. వనమాకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. లక్ష్మీదేవిపల్లి ఉప సర్పంచ్ రాజశేఖర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యువ నాయకులు ఎడవల్లి నవీన్, చందూనాయక్ తవిశెలగూడెంలో ప్రచారంలో పాల్గొన్నారు.

**పాల్వంచ పట్టణంలో ర్యాలీ**

పాల్వంచ, నవంబర్ 21 : బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఎడవల్లి నవీన్‌బాబు, భూక్యా చందూనాయక్, తుమ్మల శివారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పాల్వంచ పట్టణం ప్రశాంతికాలనీ నుంచి కేటీపీఎస్ కార్నర్ వరకు ర్యాలీ నిర్వహించి కారు గుర్తుపై ఓట్లు వేసి వనమాను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని నినాదాలు చేశారు.


ఓటు అభ్యర్థిస్తున్న 3వ వార్డు కౌన్సిలర్ కొడగాని పరమేశ్


ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జగన్నాధపురంలో ప్రచారంలో పాల్గొన్న ఎడవల్లి సుశీల

# అన్నివర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

**బీసీ బిడ్డ వనమాకు ముదిరాజుల మద్దతు**

**బీఆర్ఎస్ నాయకుడు మోరె భాస్కర్‌రావు**

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 21 : అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నివర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఏ ఒక్కరిపై పక్షపాత వైఖరిలేదని స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణంలో ఇంటి క్రమబద్ధీకరణ పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ యాజమాన్యపు హక్కులను ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు కల్పించారని గుర్తుచేశారు. బీసీ బిడ్డ వనమాను గెలిపించుకుంటామని స్పష్టంచేశారు. పదవులను కట్టబెట్టిన బీఆర్ఎస్‌పైనే తుమ్మల, పొంగులేటి డబ్బు అహంకారంతో ఆరోపణలు చేస్తూ విషం కక్కుతున్నారన్నారు. వారికే ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొత్తగూడెం ముదిరాజు సంఘం నాయకుడు వనమాకు మద్దతును ప్రకటించారు. సమావేశంలో పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్, బండిరాజు, యూసుఫ్, మధు, హుస్సేన్, కలకోటి ఐలయ్య, సంగెపు రాంప్రసాద్, ముదిరాజు సంఘం పట్టణ అధ్యక్షుడు కోలా ఎల్లయ్య, ప్రభాకర్, సంపత్, విశ్వనాథ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మోరె భాస్కర్‌రావు

# వనమా గెలుపు ఖాయం : ఎడవల్లి


మాట్లాడుతున్న ఎడవల్లి కృష్ణ

పాల్వంచ, నవంబర్ 21 : గెలుపు దిశగా కారు దూసుకుపోతోందని.. కారు స్పీడుకు హస్తం, సింహం గుర్తులు కుదేలవుతున్నాయని కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ అన్నారు. పాల్వంచ పట్టణంలోని ప్రశాంతికాలనీలో బీఆర్ఎస్ నాయకులు తుమ్మల శివారెడ్డి నేతృత్వంలో ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో 300 కుటుంబాలు మంగళవారం చేరాయి. వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి సీఎం కాబోతున్నారని, ఇక్కడ ఇక్కడ వనమా ఎమ్మెల్యే అవుతారని అన్నారు. ఇప్పటికే అన్ని సమస్యలకు పరిష్కారం చేశానని, ఇంకా ఏమైనా ఉంటే మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎడవల్లి నవీన్‌బాబు, శివారెడ్డి, కాంపెల్లి కనకేశ్, భూక్యా చందూనాయక్, దాసరి నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్‌కే ఆచార్యులు పాల్గొన్నారు.